PRGI Regd. No : APTEL/26/A0819




నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 26 | గురువారం 30, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari





పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ -తమిళనాడులో డీఎంకే కూటమి-కేరళలో యూడీఎఫ్-అస్సాం బీజేపీ -పుదుచ్చేరిలో ఏఎన్ఆర్ కాంగ్రెస్, భాజపా కూటమి

కేరళలో యూడీఎఫ్, ఎల్డీఎఫ్ మధ్య హోరాహోరీ తప్పదన్న సర్వేలు-తమిళనాడులో డీఎంకే కూటమికి అధిక స్థానాలు, విజయ్ పార్టీకి గణనీయ ఓట్లు

## పశ్చిమ బెంగాల్‌లో

## టీఎంసి, బిజెపి మధ్య తీవ్ర పోటీని

# అంచనా వేసిన ఎగ్జిట్ పోల్స్

వివిధ సర్వే సంస్థల అంచనాల్లో భారీ తేడాలతో పెరిగిన ఉత్కంఠ-బెంగాల్‌లో కొన్ని సర్వేలు బీజేపీకి, మరికొన్ని తృణమూల్‌కు పట్టం

న్యూఢిల్లీ ఏప్రిల్ 29: దేశవ్యాప్తంగా ఆసక్తి రేపిన కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియడంతో, పలు జాతీయ సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను విడుదల చేశాయి. ఈ అంచనాలు మిశ్రమ ఫలితాలను సూచిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో నువ్వానేనా అన్నట్టు పోటీ ఉండగా, తమిళనాడులో డీఎంకే కూటమి వైపు మొగ్గు కనిపిస్తోంది. కేరళలోనూ హోరాహోరీ పోరు తప్పదని సర్వేలు చెబుతున్నాయి.

తమిళనాడు ఎగ్జిట్ పోల్స్ (మొత్తం స్థానాలు: 234)

తమిళనాడులో డీఎంకే కూటమి మరోసారి అధికారం చేపట్టే అవకాశాలున్నాయని చాలా సర్వేలు అంచనా వేశాయి. అయితే, నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ గణనీయమైన ఓట్లను సాధించి, రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించినట్లు తెలుస్తోంది.

పీపుల్స్ పల్స్:డీఎంకే కూటమి 125-145, అన్నాడీఎంకే కూటమి 65-80, టీవీకే 18-24.మ్యాట్రిజ్: డీఎంకే కూటమి 122-132, అన్నాడీఎంకే కూటమి 87-100, టీవీకే 10-12.

చాణక్య స్ట్రాటజీస్:డీఎంకే కూటమి 145-160,

2లో

### పర్యాటక రంగానికి

# కొత్త కళ తీసుకురావాలి

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్ ఏప్రిల్ 29 : రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని ఉన్నతాధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పర్యాటక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త శోభను తీసుకొచ్చేందుకు పలు అంశాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివరిలో నవంబర్ లేదా డిసెంబర్‌లో వీటిని

2లో

### కష్టపడితే సాధారణ కార్యకర్తకు కూడా

# పొలిట్ బ్యూరోమెంబెర్

## - టీడీపీ వర్కింగ్ ప్రసిడెంట్ నారా లోకేశ్



అమరావతి ఏప్రిల్ 29:ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయని కార్యకర్తల కష్టం వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని మంత్రి

2లో

## అతిగా ప్రవర్తిస్తే

# సహించేది లేదు

## - టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి ఏప్రిల్ 29:అతిగా ప్రవర్తిస్తే సహించేదిలేదు అని పవన్ కల్యాణ్‌తో నేను బాగానే ఉన్నాశీ : టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు సొంత పార్టీ నేతలకు, కార్యకర్తలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికారం వచ్చిందన్న అహంతో ఎవరూ ఇగోలకు పోవద్దని, క్రమశిక్షణ తప్పితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. పార్టీ నేతలు, కార్యకర్తల ప్రవర్తనపై కీలక సూచనలు చేస్తూనే, మరోవైపు వైసీపీపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. “ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు నన్ను తీవ్ర మనస్తాపానికి గురి చేశాయి. మనం సుపరిపాలన అనే యజ్ఞం చేస్తుంటే, మన నేతలే సరిగా వ్యవహరించకుంటే బాధ కలుగుతుంది. ప్రజలతో సౌమ్యంగా ఉండాలి, వారికి అందుబాటులో ఉ ండాలి. నేతలు, కార్యకర్తలు చేసే తప్పులు పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయి” అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు, ఫొటోలు, కుర్చీల దగ్గర చిన్నపాటి గొడవలు కూడా రాకూడదని, అతిగా ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని హితవు పలికారు. గత పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూసే ప్రజలు వారికి బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. బూతులు, దాడులు,

2లో

### రేవంత్ రెడ్డికి నాకు

# వ్యక్తిగత పంచాయతీ లేదు: కేటీఆర్



హైదరాబాద్ ఏప్రిల్ 29 : అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ‘అధికారం రావడం, పోవడం రొటీన్‌గా జరిగేదే. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. కానీ.. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించాలి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో పాటు.. బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయి. అధికారం మనకేమీ కొత్త కాదు’ అని మాజీ మంత్రి అన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడవద్దని, ఆగమై ఓటు వేయొద్దని అన్నారని మాజీ మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డికి.. తనకు వ్యక్తిగత పంచాయతీ లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించామని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతారని క్లియర్‌గా చెప్పారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలామంది చెప్పారని తెలిపారు. 2023 తర్వాత బీఆర్ఎస్‌కు చాలా షాక్‌లు తగిలాయన్నారు. ‘అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. కేసీఆర్‌కు రెండోసారి ఫ్రాక్చర్

2లో

# ప్రతి ఒక్కరికీ 47 రకాల పరీక్షలు

## - ఏపీలో వినూత్న ఆరోగ్య సంరక్షణ పథకం



అమరావతి ఏప్రిల్ 29 : రోగాల ముందస్తు నివారణ చర్యలకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసేందుకు సమగ్ర వైద్య పరీక్షలు చేపడతామని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు దిశగా వైద్యారోగ్య శాఖ ప్రధాన నిర్ణయాన్ని తీసుకుంది. 104 సంచార వైద్య వాహనాల ద్వారా సాలీనా రూ.162.72 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రతి వ్యక్తికీ 47 రకాల వైద్య పరీక్షలు చేపట్టే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఆమోదం తెలిపారు. ఎన్‌సిడి సర్వేలో... వివిధ జబ్బులపాలైన లేదా అవకాశమున్న వారిగా గుర్తించిన వారితో పాటు సంక్షేమ విద్యా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులతో కలిపి ఏడాదికి 56 లక్షల 40 వేల మందికి ఒక్కొక్కరికీ 47 రకాల పరీక్షలు చేస్తారు.

2లో

# సంపాదకీయం

## సామాజిక చైతన్య స్ఫూర్తి.....శ్రీశ్రీ !

కవులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలుపుతూనే ఉం టారు. సమాజ రుగ్మతలను ప్రశ్నిస్తూనే ఉంటారు. ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటారు. ఇలా ఎందరో తమ రచనల ద్వారా...సమాజహితం కోసం కవిత్వాన్ని రాస్తూ వస్తున్నారు. కాలమేదైనా తమకు అనుభవంలోకి వచ్చిన విషయాలను గమనించి వారు ఆయా కాలాల్లో ప్రజా చైతన్య దీపికలుగా వెలుగొందారు. అలాంటి వారిలో శ్రీరంగం శ్రీనివాసరావు ముందుంటారు. ఆయననే మనం శ్రీశ్రీగా పిలుచుకుంటాం. పాడవోయి భారతీయుడా అని శ్రీశ్రీ రాసిన ఓ సినిమా పాటలో స్వాతంత్ర్యం వచ్చెనని, సభలో పెట్టి, సంబరపడిపోకు అంటా రు. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు.. నిరుద్యోగ సమస్య ఇలా అన్నింటిని కలగలిపి రాసిన ఆ పాట నేటికి స్ఫూర్తి దా యకం. నిజంగా నేటికీ అది నిత్య నూతనం. కాలం మారిం ది. పాలకులు మారారు. కానీ పరిస్థితులు మారలేదు. ఇవన్నీ కూడా ముందే ఊహించి రాసిన మహాస్రష్ట మన శ్రీశ్రీ. తొలినాళ్లలో సంప్రదాయ ఛందస్సుతో భక్తి గీతాలు రాసినా, వెండితెరపై భావుకత పండించే సినీ గీతాలు రచించినా.. ఆయన అసలు సిసలు రూపం మాత్రం సామాజిక చైతన్యం లోనే ఆవిష్కృతమైంది. తాను జీవించిన కాలం నాటి సమాజ అవసరాలకు, మార్పులకు అనుగుణంగా స్పందిస్తూ, తన కలాన్ని అభ్యుదయ పదం వైపు మళ్ళించిన తీరు సాటిలేనిది. మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు, అందరి ప్రీతిపాత్రమైన 'శ్రీశ్రీ' జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం. 1910 ఎప్రిల్ 30న విశాఖపట్నంలో జన్మిం చిన శ్రీ శ్రీ, తన అక్షరాలతో తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపించిన విప్లవ కవి, హేతువాది, అభ్యుదయవాది. ఆయన రచనలు సామాన్యుడి జీవన సమస్యలను, సమాజం లోని అసమానతలను, అణచివేతలను ప్రతిబింబించి, చైతన్యాన్ని రగిల్చాయి. శ్రీ శ్రీ సాహిత్యం తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, సామాన్యుడి భాషలో, సమాజ సమస్యలను చర్చించే అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ బాటలు వేశారు. ఆయన అత్యంత ప్రసిద్ధ రచన మహాప్ర స్థానం (1950) తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది. మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపం చం పిలిచింది! పదండి ముందుకు, పడండి త్రోసుకు! అంటూ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరిచే ఈ కవితా సంపుటి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తర్వాత' అని విభజించేలా చేసింది. శ్రీశ్రీ కేవలం కవిగా మాత్రమే కాక, తెలుగు సినిమా పాటల రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో తెలుగు వీర లేవరా, దీక్ష బూని సాగర అనే పాట తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ప్రాస, శ్లేష, అల్పాక్షరాల్లో అనల్పా ర్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటి. ఆయన పాటలు సందర్భా నుసారంగా ఆలోచనను రేకెత్తించేలా ఉంటాయి. శ్రీ శ్రీ ఒక హేతువాది, నాస్తికుడు, అభ్యుదయ వాది. ఆయన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా సామాజిక మార్పుకు కృషి చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున ప్రచారం చేసిన శ్రీ శ్రీ, 1969లో తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్య వాదాన్ని సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు. వ్యక్తికి బహువచనం శక్తి అనే ఆయన వాక్యం సమాజంలో చైతన్యాన్ని నింపింది. రాజవీధుల్లో, పండితుల చర్చాగోష్ఠుల్లో, రాజదర్బారుల్లో మాత్రమే వెలుగొందిన తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడి చెంతకు తీసుకొచ్చిన మహాకవి శ్రీ శ్రీ అని చెప్పనక్కర్లేదు. నాదొక స్వర్గం! అనర్గళం, అనితర సాధ్యం, నా మార్గం! అంటూ ఆయన చాటిన ఆత్మవిశ్వాసం, తెలుగు జనాన్ని చైతన్యవంతులను చేస్తోంది. ఆయన కవితలు పరుగులు పెడతాయి, సూదుల్లా గుచ్చుకుంటాయి, ఆలోచనను రేకెత్తి స్తాయి. ఆయన సాహిత్య ప్రస్థానాన్ని, బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రముఖ సినీ కవి వేటూరి శ్రీశ్రీ పుట్టుకతో మనిషి, వృద్ధాప్యం లో మహర్షి, మధ్యలోనే కవి, ఎప్పటికీ ప్రవక్త అన్న వేటూరి మాటలు శ్రీశ్రీ జీవిత కాలక్రమానికి నిలువుటద్దం. సాహితీ లోకంలో ఎన్నో మార్పుల గాలులు వీయవచ్చు, సిద్ధాంతాల తుఫానులు చెలరేగవచ్చు, కానీ శ్రీశ్రీ అనే మహాకవి సష్టించిన అభ్యుదయ భావజాలం అనే సంతకాన్ని ఏ గాలీ చెరిపేయ లేదని, దానికి కాలమే కాపలాగా నిలుస్తుందని గుర్తించాలి. శ్రీశ్రీ దృష్టిలో కవిత్వం అంటే కేవలం పదాల పొందిక కాదు. అది ఒక సామాజిక బాధ్యత. కవితా ఓ కవితా! నీ వెలుగుల వెంట పరుగెత్తుతా!' అని పాడుకున్నా, ఆ వెలుగును ఆయన సామాన్యుడి గుడిసెలో వెతకడానికే ప్రయత్నించారు. భావ కవిత్వపు సుకుమారత్వం నుండి 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అనే గర్జన వైపు సాగిన ఆయన ప్రయాణం ఒక చారిత్రక అవసరం. 'కాయ కష్టం చేసేవాడికి, చెమట చుక్కలు చిందించేవాడికి నా కవిత్వం అంకితం' అని ప్రకటించి నప్పుడు, ఆయన కేవలం ఒక కవిగా కాకుండా సామాజిక విప్లవకారుడిగా అవతరిం చారు. కుల మతాల చట్రంలో ఇరుక్కుపోయిన సమాజానికి ఆయన అక్షరాలు ఒక శస్త్రచికిత్స వంటివి. 'జగన్నాథ రథచ క్రాల్ వస్తున్నాయ్ వస్తుస్తున్నాయ్ పతితులార భ్రష్టులార బాధాసర్పదష్టులార' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు సామా న్యుడి గుండెల్లో ఒక ధైర్యాన్ని నింపింది. ఒక కవిగా ఆయన తన సౌందర్యారాధనను కూడా శ్రమలో వెతుక్కు న్నారు. అందుకే శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు అంటూ శ్రామికుడి చెమట చుక్కలో ప్రపంచాన్ని చూశారు. అలాగే యువతను చైతన్య పరచడంలో శ్రీశ్రీ శైలి అనన్యం. సోమరితనాన్ని నిరసిస్తూ ఆయన చేసిన హెచ్చరిక ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి.. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రారండి! అని పిలుపునిచ్చినప్పుడు, ఆయనలోని ప్రవక్త స్పష్టంగా కనిపిస్తారు. గాలి ఎటు వీచినా, కాలం ఎటు మళ్లినా తన నిబద్ధతను మార్చుకోని ఆ అక్షర యోధుడు, నిప్పులు కురిపించే కన్నులతోనే వెన్నెల లాంటి స్వచ్ఛమైన అభ్యుదయాన్ని కలగన్నారు. కాలం మారుతున్నా, లోకం కొత్త పుంతలు తొక్కుతున్నా, తెలుగువాడి గుండె చప్పుడై వినిపించే శ్రీశ్రీ సంతకం అక్షర సత్యమై నిలిచి ఉంటుంది. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతి చ్చాను అని ప్రకటించిన ఆ మహనీయుడు, తన రచనల ద్వారా సామాన్యుడికి ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు.

## కష్టపడితే సాధారణ కార్యకర్తకు కూడా పొలిట్ బ్యూరోమెంబర్

నారా లోకేశ్ అన్నారు. వారి సంక్షేమం కోసం ఇప్పటికే రూ.160 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ తెలుగువారికి గుర్తింపునిస్తే, చంద్రబాబు ఈ జాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. మంగళగిరిలో జరిగిన తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు పెరిగాయని లోకేశ్ అన్నారు. కానీ, తనలో ఏమాత్రం అహంకారం లేదని పేర్కొన్నారు. 'యువగళం' పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానని, అందరినీ కలుపుకొని ముందుకెళతానని చెప్పారు. మహానాడులో తీసుకున్న ఆరు కీలక నిర్ణయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల పనితీరును గమనించేందుకే 'మై టీడీపీ' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. కష్టపడితే సాధారణ కార్యకర్తకు కూడా పొలిట్ బ్యూరోలో చోటు దక్కుతుందని భరోసా ఇచ్చారు. వైసీపీ పాలనను 'విధ్వంసం'తో పోల్చిన లోకేశ్, తమ లక్ష్యం కేవలం 'అభివృద్ధి' అని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు ప్రచారం చేసే అసత్యాలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. అహంకారం పెరిగితే ఏమవుతుందో 2024 ఎన్నికల ఫలితాలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. జగన్ పార్టీది కేవలం క్రెడిట్ చోరీ జబ్బు మాత్రమేనని, ఆ పార్టీకి ఎండ్ కార్డ్ వేసే బాధ్యత పసుపు సైన్యానిదేనని ధీమా వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డికి నాకు వ్యక్తిగత పంచాయతీ లేదు: కేటీఆర్

జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు' అని కేటీఆర్ తెలిపారు. గతంలో కేసీఆర్ రైతుబంధు ఇస్తుంటే.. ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా అని? పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధును కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని గుర్తుచేశారు. కానీ.. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలన్నారు. చాలా నియోజకవర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు.. ఈ ఎమ్మెల్యే తమకొద్దని అనుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

## ప్రతి ఒక్కరికీ 47 రకాల పరీక్షలు

జబ్బులకు గురైన వారికి చికిత్స అందిస్తున్న ప్రస్తుత విధానానికి భిన్నంగా...పౌరుల ప్రస్తుత సమగ్ర ఆరోగ్య పరిస్థితిని వివిధ పరీక్షల ద్వారా మదింపు చేసి తద్వారా రోగాలను నివారించే దిశగా తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. ఈమేరకు విస్తృత చర్చలనంతరం 104 వాహనాల ద్వారా అమలుకానున్న పౌరుల ఆరోగ్య తనిఖీ(సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్) పథకానికి మంత్రి ఆమోదం తెలిపారు.

**కొత్త పుంతలు తొక్కనున్న 104 సేవలు**

ఇప్పటి వరకు 104 సంచార వైద్య వాహనాల ద్వారా గ్రామ స్థాయిలో 15 రోజులకోసారి 6 రకాల పరీక్షలు మాత్రమే జరుగుతున్నాయి. అవి...ర్యాండమ్ బ్లడ్ షుగర్, యూరిన్ షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు ర్యాపిడ్ డయోగ్నాస్టిక్ టెస్ట్, యూరిన్ అల్బుమిన్ మరియు గర్భధారణ నిర్ధారణకు మూత్ర పరీక్ష. ఇవి కూడా ఎక్కువ భాగం అంతగా ఖచ్చితమైన ఫలితాలివ్వని ర్యాపిడ్ కిట్స్ ద్వారా జరుగుతున్నాయి. దీంతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో వ్యక్తుల డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీ కావడంలేదు. దీనికి భిన్నంగా నూతన 104 సేవల అమల్లో భాగంగా 11 అంశాలకు సంబంధించి గుర్తించిన ప్రతి వ్యక్తికీ మొత్తం 47 రకాల పరీక్షలు జరుగుతాయి. వీటి వివరాలు: కాలేయ సంబంధిత పరీక్షలు(ఎల్ఎఫ్‌టి)-8, మూత్ర విశ్లేషణ-6, కొవ్వు సంబంధిత పరీక్షలు(లిపిడ్ ప్రొఫైల్)-5, తెల్ల రక్త కణాల కౌంట్-5, ఎర్ర రక్త కణాల కౌంట్-5, ఎలక్ట్రొలైట్ పరీక్షలు-4, మూత్ర పిండాల పరీక్షలు(ఆర్ ఎఫ్‌టి)-3, గ్లూకోజ్ పరీక్షలు-3, కోయాగ్యులేషన్ పరీక్షలు(రక్తం గడ్డకట్టడానికి సంబంధించి)-2, ఇఎస్ఆర్( ఇన్‌ఫెక్షన్‌కు సంబంధించి)-1 తోపాటు 5 ఇతర పరీక్షలు.

**ప్రయోజనం**

ఈ సమగ్ర వైద్య పరీక్షల ఫలితాల ఆధారంగా పౌరుల ఆరోగ్య స్థితికి సంబంధించి వ్యక్తిగత స్థాయిలో డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందించి సంజీవని పథకం కింద ఆయా వ్యక్తులకు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మున్ముందు రోగాల నివారణకు చేపట్టాల్సిన విషయాలపై తగు సూచనలు అందించడం జరుగుతుంది. ఈమేరకు ఈ సమగ్ర వైద్య పరీక్షల ప్రారంభం రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ దిశగా ఎంతో ప్రాముఖ్యమైన చర్య అని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.

**సర్వీస్ ప్రొవైడర్ పాత్ర**

మొదటి దశలో ఐదేళ్ల కాల పరిమితితో కూడిన ఈ పథకంలో భాగంగా...మొత్తం 904 వాహనాలతో 104 సంచార వైద్య సేవల్ని నిర్వహిస్తున్న సర్వీస్ ప్రొవైడర్ ప్రతి వాహనంలోనూ సెమీ ఆటోమెటిక్ బయో కెమిస్ట్రీ ఎనలైజర్, సిబిసి మెషీన్ 3 పార్ట్ ఎనలైజర్, మైక్రోస్కోప్ మరియు ఇంక్యుబేటర్‌ను స్వంత ఖర్చుతో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు వివిధ పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే రిఏజెంట్లను ఇతర వస్తువులను కూడా సమకూర్చాలి. ప్రతి వాహనం రోజుకి 20 మంది చొప్పున నెలలో 26 పని దినాల్లో మొత్తం 520 మందికి 47 చొప్పున పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. విస్తృత ప్రయోజనాల లక్ష్యంగా రూపొందించిన ఈ పథకాన్ని అతి త్వరలో ప్రారంభించడానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా శాఖ ఉన్నతాధికారులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. రెండు నెలల్లో ఈ సేవల్ని ప్రారంభించడానికి కృషి చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు.

## పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలి

నిర్వహించేందుకు ప్లాన్ చేయాలని సూచించారు.రాష్ట్రంలోని కీలక పర్యాటక కేంద్రాల్లో వారాంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. సోమశిల, రామప్ప, యాదాద్రి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గోల్కొండ, తారామతి బరాదరిలలో జరుగుతున్న పనులపై ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల ఏర్పాట్లపై రాజీ లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, టెంట్లు, గ్లాస్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రహదారి పక్కన విశ్రాంతి కేంద్రాలు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రతి టూరిజం ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారులను నియమించాలన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో నగరాన్ని సుందరీకరిస్తామని తెలిపారు. స్కైవాక్‌లు, శిల్పాలతో హైదరాబాద్‌కు కొత్త ఆకర్షణ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## అతిగా ప్రవర్తిస్తే సహించేదిలేదు

సెటిల్మెంట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ జనసేన, బీజేపీ నేతలతో సమన్వయంతో ముందుకు సాగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "నేను, పవన్ కల్యాణ్ ఎంతో చక్కగా ఉంటున్నాం. మంచి సంబంధాలు కొనసాగిస్తున్నాం. ఇదే స్ఫూర్తి క్షేత్రస్థాయిలోనూ కనిపించాలి. బీజేపీని కూడా సమన్వయం చేసుకుని వెళ్లాలి. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య గ్యాప్ లేదు, రాకూడదు" అని ఆయన పేర్కొన్నారు. తాను లేకుండా ఎంపీ రాకూడదని ఎమ్మెల్యేలు అనడం సరైన పద్ధతి కాదని,అందరూ మనస్పర్థలు లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నా రాజకీయ జీవితంలో ఎంతోమంది నేతలతో పోరాడాను. కానీ తొలిసారిగా నేరస్థులతో పోరాడుతున్నాం. సొంత బాబాయి వివేకాను హత్య చేసి ఆ నెపాన్ని మనపై నెట్టారు. తమ కార్యకర్తను కారుతో తొక్కించి ఆ పాపాన్ని కూడా మనకే అంటించారు. కబ్జా చేసిన ఆస్తుల కోసం కడపలో అనుచరుడినే చంపేశారు" అని తీవ్ర ఆరోపణలు చేశారు. వాస్తవాలు బయటపడితే ఎదురుదాడి చేయడం వారికి అలవాటని విమర్శించారు. మనది అభివృద్ధి అయితే వాళ్లది అవినీతి అని, మనది వికాసం అయితే వాళ్లది విధ్వంసమని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమికి ఓటేశారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. "మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయి. 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలి. అప్పుడే మనం బాగా పనిచేసినట్టు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు, మళ్లీ మళ్లీ గెలవాలి. పనిచేసిన వారికే పదవులు వస్తాయి" అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ, బీజేపీ మధ్య తీవ్ర పోటీని అంచనా వేసిన ఎగ్జిట్ పోల్స్

అన్నాడీఎంకే కూటమి 50-65, టీవీకే 13-18.

సీఎన్ఎన్-న్యూస్18 సర్వే ప్రకారం, ఓట్ల శాతంలో అన్నాడీఎంకే కూటమికి 39.9 శాతంతో స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ, డీఎంకే కూటమి 38.9 శాతం ఓట్లతో వెనుకబడింది. అయితే, టీవీకే పార్టీ 15.8 శాతం ఓట్లతో ఫలితాలను ప్రభావితం చేయనుంది.

**పశ్చిమ బెంగాల్ ఎగ్జిట్ పోల్స్ (మొత్తం స్థానాలు: 294)**

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపై సర్వే సంస్థల మధ్య భిన్న అంచనాలు వ్యక్తమయ్యాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అయితే, ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందనే దానిపై ఏకాభిప్రాయం లేదు. కాంగ్రెస్, వామపక్షాల అవకాశాలపై స్పష్టత లేదు.

**పీపుల్స్ పల్స్:**తృణమూల్ కూటమి 177-187, బీజేపీ 95-110.మ్యాట్రిజ్: బీజేపీ 146-161, తృణమూల్ కూటమి 125-140.పీ-మార్క్: బీజేపీ 150-175, టీఎంసీ కూటమి 118-138.ఏబీపీ-సీ ఓటర్:హొటీఎంసీ 152--164, బీజేపీ 109--121.ఇండియా టుడే - యాక్సిస్ మై ఇండియా:హొబీజేపీ 134--160, టీఎంసీ 130--156.

రిపబ్లిక్ - జన్ కీ బాత్: బీజేపీ 162--185, టీఎంసీ 104--121.ఎన్డీటీవీ పోల్ ఆఫ్ పోల్స్: టీఎంసీ 156, బీజేపీ 121.

కేరళ ఎగ్జిట్ పోల్స్ (మొత్తం స్థానాలు: 140)


కేరళలో అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్ మధ్య గట్టి పోటీ నెలకొన్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చాలా సర్వేలు యూడీఎఫ్‌కు స్వల్ప ఆధిక్యం కనబరిచాయి.

మ్యాట్రిజ్:యూడీఎఫ్ 70-75, ఎల్డీఎఫ్ 60-65, ఎన్డీయే 3-5.ఓట్ వైబ్:హొయూడీఎఫ్ 79-80, ఎల్డీఎఫ్ 58-68, ఎన్డీయే 0-4.పీపుల్ ఇన్ సైట్:హొయూడీఎఫ్ 66-76, ఎల్డీఎఫ్ 58-68, బీజేపీ 10-14.

పుదుచ్చేరిలో ఏఎన్ఆర్ కాంగ్రెస్, భాజపాహొకూటమి,కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అధికార ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్, భాజపాహొకూటమి మరోసారి అధికారంలోకి రావొచ్చని పలు సర్వేలు అభిప్రాయపడ్డాయి. 30 స్థానాల్లో ఎన్నికలు జరగ్గా.. మెజారిటీ సర్వేలు ఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి వైపు మొగ్గుచూపాయి. కాంగ్రెస్, డీఎంకే కూటమి రెండో స్థానానికి పరిమితం కానున్నాయి.

ప్ర జా పోల్:ఎన్ ఆర్ సీ ం 19-25, కాంగ్రెస ం 6-10,కావూక్య అనలిటిక్స్:ఎన్ఆర్సీ ం 17-24; కాంగ్రెసం 4-7; టీవీకేం 1-2, ఇతరులు 0-1,యాక్సిస్మైఇండియా:ఎన్ఆర్సీం 16-20, కాంగ్రెసం 6-8, టీవీకేం 2-4, ఇతరులు 1-3,పీపుల్స్ పల్స్:ఎన్ఆర్సీం 16-19, కాంగ్రెసం 10-12, ఇతరులు 1-2 ఈ అంచనాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. అసలు విజేతలెవరో తెలియాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.

# పుల్లంపేటలో స్వచ్ఛ పదం కార్యక్రమం ప్రారంభం






పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలో గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జయశ్రీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పదం కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ఉన్న రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించి, చెత్త కుప్పలను శుభ్రం చేశారు. అలాగే శివాలయం వీధి, డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, పుల్లంపేటను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతిరోజూ స్వచ్ఛ రథం ప్రతి ఇంటి ముందుకు వస్తోందని, గృహాల్లోని చెత్తను వేరు చేసి అందజేయాలని ప్రజలకు సూచించారు. గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యతగా భావించి సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, బిల్ కలెక్టర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పనిచేసి కూటమిని మరింత పటిష్టం చేద్దాం

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపు



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ బుధవారం మదనపల్లెలో పర్యటించారు.ఇందులో భాగంగా పట్టణంలోని సొసైటీ కాలనీ,చల్లపల్లి నరసింహారెడ్డి నివాసంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీను) మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో పలు కీలకమైన పార్టీ అంశాలపై సవివరంగా చర్చించడంతో పాటు,మదన పల్లె పర్యటన సందర్భంగా అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఉర్దూ అకాడమీకి ప్రత్యేక నిధులు మంజూరు చేయడంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని సూచించారు.కూటమి పాలనలో ఏపీ సర్వతోముఖాభి వృద్ధి సాధిస్తోందని,నూతన మదనపల్లి జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ సేతు నల్లుస్వామి, పుంగనూరు తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ సోహెల్ బాషా,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,బీజేపీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,జిల్లా నాయకులు బర్నేపల్లి రవికుమార్,కృష్ణమూర్తి,వి.కోట టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఉమర్,కోసూరి భవాని తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక దిగ్గజం, రీజెన్సీ గ్రూప్ అధినేత డాక్టర్ జి.ఎన్. నాయుడు కన్నుమూత

## - టిడిపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: హైదరాబాద్: తెలుగు పారిశ్రామిక రంగంలో ఒక ధ్రువతార నిలిచిపోయింది. రీజెన్సీ సిరామిక్స్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త మరియు తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ నాయుడు డాక్టర్ జి.ఎన్. నాయుడు (84) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇంజినీరింగ్ రంగంలో విశేష అనుభవం కలిగిన ఆయన, పారిశ్రామికవేత్తగా ఎదిగి వేలాది మందికి ఉపాధి కల్పించారు. అలాగే సామాజిక రంగంలో కూడా ఆయన చేసిన సేవలు విశేషం. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక రంగానికి తీరని లోటు. జి.ఎన్. నాయుడు మృతి పట్ల తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

**బాల్యం -- విద్యాభ్యాసం**

జి.ఎన్. నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా పుల్లంపేట మండలం టీ.కమ్మపల్లి అనే మారుమూల గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం అంతా స్వగ్రామంలోనే పూర్తి చేశారు. అనంతరం ఉన్నత విద్య కోసం ఇంజినీరింగ్ కళాశాల నుండి సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. చదువు పూర్తయ్యాక ఉన్నత ఉద్యోగాలు వచ్చినప్పటికీ, ఆయన దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన రంగాల్లో విశేషంగా (ప్రభుత్వ బోర్డుల్లో) సేవలందించి, అక్కడ ఆయన తన ప్రతిభతో గుర్తింపు పొందారు. సాంకేతిక పరిజ్ఞానంపై ఆయనకు ఉన్న పట్టుదల, ఆయన చేపట్టిన భారీ పారిశ్రామిక ప్రాజెక్టులకు బలమైన పునాది వేసింది.

**రీజెన్సీ సిరామిక్స్ స్థాపన**


తన ప్రతిభ, దీక్షతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సివిల్ ఇంజినీర్‌గా ప్రారంభించిన జి.ఎన్. నాయుడు గారు, దాదాపు రెండు దశాబ్దాల సేవలో కృషి చేశారు. అనంతరం స్వతంత్రంగా వ్యాపార రంగంలోకి ప్రవేశించి 1983లో రీజెన్సీ సిరామిక్స్‌ను స్థాపించారు. వ్యాపారంలో ఆయన చూపిన అంకితభావం అసాధారణమైంది. భారతదేశంలో సిరామిక్ రంగం ఇంకా శైశవ దశలో ఉన్నప్పటికీ, అంతర్జాతీయ నాణ్యతతో కూడిన టైల్స్ ఉత్పత్తిని ప్రారంభించి, 'మేడ్ ఇన్ ఇండియా' బ్రాండ్‌కు గౌరవాన్ని తీసుకువచ్చారు. రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఆయన స్థాపించిన రీజెన్సీ సిరామిక్స్ విస్తరించి, వేలాది మందికి ఉపాధి కల్పించింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూడా ఆయన కృషి చేశారు. యాజమాన్యంగా ప్రారంభించిన ఈ సంస్థ, ఆ తరువాత కాలంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. వేలాది మంది కార్మికులకు మరియు ఉద్యోగులకు జీవనోపాధి కల్పిస్తూ అభివృద్ధి చెందింది.జివిఎం నాయుడు మృతి పై టీ. కమ్మపల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి వ్యక్తి మా గ్రామంలో పుట్టడం మా అదృష్టమని ఆయన లేని లోటు ఎవరూపూడ్చలేనిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# విలేకరి హత్య కిరాతకం : డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఏబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి వి.జగన్మోహన్ రెడ్డిని రౌడీషీటర్ తమీమ్ వెంటాడి కత్తితో నరికి చంపి బైక్ పై పారిపోవడం అత్యంత కిరాతకం, దారుణమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిందితున్ని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే విలేకరి జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతల పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగంభట్లు అన్నట్లు తయారైందన్నారు. ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుందని తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్త అశోక్ రెడ్డి, నాయకులు ఉత్తన్న, సురేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డి డి ఓ.: గంగాభవాని



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్ : తిరుపతి జిల్లా పుల్లంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గంగాభవాని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల అమలు తీరు పై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ తనిఖీలో ఎంపీడీవో జయశ్రీ, ఏవో శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, జీఎస్‌డబ్ల్యూఏ అధికారి లక్ష్మీపతి తదితర అధికారులు పాల్గొన్నారు. అధికారులు కలిసి ఎస్‌డబ్ల్యూసీ, హౌస్ ట్యాక్స్, ఐవిఆర్ఎస్, పీజీఆర్ఎస్, జనగణన సెల్ఫ్ ఎన్యూమరేషన్ వంటి అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాభవాని మాట్లాడుతూ, మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, తహసీల్దార్‌ల సమన్వయంతో ప్రతి సోమవారం మండల కేంద్రంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పై స్థాయి అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక స్థాయిలోనే పరిష్కారాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్‌డబ్ల్యూసీ కార్యక్రమంలో సంపద సృష్టి, స్వచ్ఛ రథం ద్వారా గ్రామాల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛ రథం గ్రామాల్లో తిరుగుతూ ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పిస్తోందని, ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజల సహకారంతోనే విజయవంతమవుతుందని ఆమె అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని గంగాభవాని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల నీటి కొరత ఏర్పడితే ప్రజల అవసరాలకు అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రాజ్, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి విలేకరి దారుణ హత్య అమానుషం

## - జనసేన నేత దాసరి రవిశంకర్



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: చిత్తూరు జిల్లా, వి.కోట మండలం ఏబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి వి.జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య అమానుషమని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని, అలాంటి జర్నలిస్టులపై దాడులు, హత్యలు క్షమించరాని నేరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటివి చోటు చేసుకోవడం ఎంతో దురదృష్టకరం, సిగ్గు చేటన్నారు. స్వేచ్ఛాయుతమైన జర్నలిజం తప్పనిసరి చేయాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా నిలిచి, దారుణానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# విలేఖరి హత్యపై కఠిన చర్యల తీసుకోవాలి



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: ఆంధ్రజ్యోతి పత్రికా విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ తిరుపతి జిల్లా పుల్లంపేట మండలానికి చెందిన పత్రిక విలేకరులు తహసీల్దార్ పుల్లారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ, ఒక జర్నలిస్టుపై జరిగిన ఈ దారుణ హత్య కేవలం వ్యక్తిపై దాడి మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన వ్యక్తి స్వేచ్ఛ, భావ ప్రకటన హక్కులపై ఇటువంటి ఘటనలు తీవ్రమైన ప్రభావం చూపుతాయని, ప్రజా సమస్యలపై పోరాడే విలేకరుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఒక విలేఖరి మరణం సమాజానికి పెద్ద లోటు అని, జర్నలిజం విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. అంతేకాక, మృతుడైన ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# పీలేరు ఎమ్మార్వోకు జర్నలిస్టుల వినతి పత్రం




పీలేరు(ప్రజా సీమ) : చిత్తూరు జిల్లా వి.కోటకు చెందిన పాత్రికేయుడు జగన్మోహన్ రెడ్డి హత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ పీలేరు జర్నలిస్టుల సంఘం హంతకులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది.ఈ నేపథ్యంలో పీలేరు పట్టణంలోని జర్నలిస్టులు ఎమ్మార్వో శివ కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమైన మీడియాపై ఇటీవలి కాలంలో దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.హత్యకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల భద్రతను నిర్ధారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జాకీర్ హుస్సేన్, ఆంధ్రజ్యోతి విలేకర్లు జాకీర్ రాజు, అలాగే పాత్రికేయులు రవి కిషోర్, సుబ్రహ్మణ్యం, తులసి, భాను కిరణ్, ఖాదర్ బాషా, కిల్లా విజయ్ కుమార్, జిక్రియా, గోపి తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# అనంతపురం బొప్పాయికి భౌగోళిక సూచిక కొరకు దరఖాస్తు

### - మిట్స్ వర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి






మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ ఆధ్వర్యంలో అనంతపురము బొప్పాయి పండ్లకు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం అధికారికంగా దరఖాస్తు సమర్పించబడినట్లు వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీకి చెందిన మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) మద్ధతుతో ఈ దరఖాస్తు సమర్పించబడిందన్నారు. అనంతపురము బొప్పాయి పండ్లు తమ ప్రత్యేకతతో గుర్తింపు పొందాయని,వాటి ఆకర్షణీయమైన రంగు,అధిక పోషక విలువలు,తియ్యని రుచి,మెత్తని గుజ్జు మరియు ఎక్కువకాలం నిలువ ఉండే లక్షణాలు ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన వ్యవసాయ-వాతావరణ పరిస్థితులతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. అనంతపురము బొప్పాయి సాగుదారులు మరియు ఉత్పత్తిదారుల సంఘం చెన్నైలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీ,ఐపీఆర్ కార్యాలయానికి జిఐ దరఖాస్తును సమర్పించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తు ద్వారా అనంతపురము బొప్పాయి పండ్లను అనంతపురం ప్రాంతానికి ప్రత్యేకంగా చెందిన విలక్షణ వ్యవసాయ ఉత్పత్తిగా అధికారిక గుర్తింపు పొందేలా కోరుతున్నామన్నారు. జిఐ రక్షణ ద్వారా ఉత్పత్తి పేరు దుర్వినియోగాన్ని నివారించడం,నిజమైన సాగుదారులకు మెరుగైన ధరలు లభించేలా చేయడం మరియు దేశీయ,అంతర్జాతీయ మార్కెట్లలో అనంతపురము బొప్పాయి పండ్ల విలువను పెంచడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు దోహదపడిన అవని ఫారం ల్యాబ్ టెక్నాలజీస్ (ఆఫ్లాబట్) ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్,అనంతపురం,మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) మరియు మిట్స్ ఆర్ అండ్ డి సెల్ వారి ప్రయత్నాలను మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సల్లర్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,అడ్వైజర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసీరామ్ నాయుడు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర డైరెక్టర్, ఏఎంసీ చైర్మన్



రాజంపేట,(ప్రజా సీమ) : చెత్త నుండి సంపద సృష్టించడం అనేది పర్యావరణాన్ని కాపాడమే కాకుండా ఆర్థిక లాభాలను కూడా చేకూరుస్తుందని క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బనరసయ్య నాయుడు తెలియజేశారు. బుధవారం నాడు రాజంపేట మండలం బోయనపల్లె నందు నిర్వహించిన "స్వచ్ఛ పథం" కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం ఇరువురు నాయకులు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ ద్వారా తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఆ వ్యర్థాల నుంచి ఎరువులను తయారు చేసుకోవచ్చునన్నారు. సంక్షేమం అభివృద్ధి వంటి కార్యక్రమాలు పరుగులు పెట్టించడం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు కి సాధ్యమన్నారు. అంతకుముందు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను క్లైప్ మిత్ర ద్వారా సేకరించి స్వచ్ఛ రథం ద్వారా చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీడీవో వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, గొంటిముక్కల పెంచలరావు, మునక్కాయలపల్లె రమణ రాజు, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వో పై యువకులు దాడి





రాజంపేట (ప్రజా సీమ): పుల్లంపేట (మం) అనాసముద్రం వీఆర్వో సుబ్బరాయుడు పై యువకుల దాడి చేసిన ఘటన బుధవారం చోటు చేసుకున్నింది. విధులు ముగించుకొని ఇంటికి భోజనానికి వెళ్తున్న సమయంలో ఆటో తో ఢీ కొట్టడంతో ఎందుకు ఆటోను తగిలించారు ప్రశ్నించునందుకు ముగ్గురు యువకులు మూకుమ్మడి దాడి చేశారు. దాడిలో వీఆర్వో సుబ్బరాయుడు మూడు మూతి పళ్ళు రాలిపోవడం తో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. సుబ్బారాయుడు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్న పుల్లంపేట పోలీసులు.

# సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు

### - మహిళల,యువతుల భద్రతకు పెద్దపీట
### - కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ స్పష్టం
### - అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయంలో సమీక్షా సమావేశం





మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లాలో మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని,వారిపై నేరాలకు పాల్పడే వారి పట్ల ఎంతటి కఠినంగానైనా వ్యవహరించాలని కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మదనపల్లెలోని అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని (ఎస్పీ ఆఫీస్) సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి,నేరాల నియంత్రణపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా మహిళలు,బాలికలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై డేగకన్ను వేయాలని,అలాంటి వారిని గుర్తించి కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. మహిళల నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రతి అధికారీ తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని,వారు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించవద్దని సూచించారు. ఇక పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల స్పందిస్తూ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని,బ్లాక్ స్పాట్‌లను గుర్తించి తగిన భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని అలాగే ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి,మదనపల్లె డీఎస్పీ బి.పావనితోపాటు పలువురు సీఐలు పాల్గొన్నారు.

# వేసవిలో జరిగే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - డిప్యూటీ హెచ్.ఈ.ఓ మహమ్మద్ రఫీ సూచనలు



మదనపల్లె (ప్రజా సీమ) : వేసవిలో సంభవించే ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి రూరల్,నక్కలదిన్నె అంగన్వాడీ కేంద్రంలో ప్రజలకు వేసవిలో సంభవించే ఆరోగ్య సమస్యలు వడదెబ్బ,వడ గాలులు,ప్రమాదాలైన పాము కాటు,జెర్రి,తెలు కుట్టుట,తేనెటీగలు,ఎలుక మరియు ఇతర విషపురుగుల కాటు మరియు కుక్క కాటు,వడదెబ్బ,ఈతకు వెళ్లి మునిగిపోవుట,సంపుల మీద మూతలు వేయకపోవడం వల్ల జరిగే చిన్న పిల్లల మరణాలు,విద్యుత్ షార్ట్ సర్క్యూట్,అగ్ని ప్రమాదాలు,గ్యాస్ లీకేజీలపై మరియు మలేరియా జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాడిప్యూటీ హెచ్.ఈ.ఓ.మహమ్మద్ రఫీ మాట్లాడుచు వేసవిలో ఆరు బయట రాత్రి వేళల్లో నిద్రించడం వల్ల విషపురుగులు,పాము కాటు,తేలు,జెర్రి కాటు వంటి ప్రమాదకర విషపురుగుల కాటుకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున బయట నిదరించరాదని,ఒకవేళ నిద్ర పోవలసి వస్తే దోమతెర వాడుకోవాళన్నారు. రాత్రి వేళ పొలాల దగ్గరికి వెళ్లే సమయంలో టార్చిలైట్ వాడుకోవాలి. సంపులపైన క్లోసింగ్ డోర్లు వేయాలని,వంట పూర్తయితే గ్యాస్ సిలెండర్ ఆఫ్ చేయాలని,అనవసంగా దిబ్బలకు,గడ్డి,చెత్తలకు అగ్గి పెట్టడం వల్ల గాలికి రగులుకొని అగ్ని ప్రమాదాలు జరగవచ్చున్నారు. ఉరుములు వచ్చే సమయంలో చెట్ల కింద ఉండరాదని,కరెంట్ వైర్లు మెల్ట్ అయి ఉంటే మరమ్మత్తులు చేయించుకోవాలని,పిల్లలను బావుల,చెరువుల దగ్గరకు ఈతకు పెద్దవారు తోడు లేకుండా పంపరాదని,మైనర్లకు స్కూటర్లు ఇవ్వరాదన్నారు. అదేవిధంగా కుక్కకాటు,పాముకాటులకు అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల నందు ఇంజక్షన్ మరియు మందులు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రులు 24 గంటలు తెరవబడే ఉంటాయని,ప్రజలు ఆరోగ్య సేవలు సద్వి యోగం చేసుకోవాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటించాలని,రోజు సాయంత్రం ఇంటి లోపల వేపాకు పొగ వేయాలని,సాయంత్రం ఇంట్లో లైట్స్ వేసిన సమయంలో కిటికీలు,తలుపులు మూసి వేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ పాకెట్స్ ఎలా ఉపయోగించాలి,ఎవరు వాడుకోవాలి,ఎక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. కరపత్రాలు,ఓ.ఆర్.ఎస్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీల్,హెల్త్ అసిస్టెంట్ గంగయ్య గౌడ,ఏ.ఎన్.ఎం విమల,మహిళా పోలీస్ నాగరాణి,ఆశాకార్యకర్త ఇందిరమ్మ పాల్గొన్నారు.

# పెట్రోల్,డీజిల్ కొరతపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

### - మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు
### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా



మదనపల్లె (ప్రజా సీమ) : కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు వ్యతిరేకం కాదని,కేవలం దానిని అమలు చేసే ప్రక్రియలోని లోపాలను మాత్రమే ప్రశ్నిస్తోందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం అయన మాట్లాడుతూ ఎన్డిఏ చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ స్వాగతిస్తోందని,అయితే పార్లమెంట్ స్థానాల పెంపు (నియోజక వర్గాల పునర్విభజన) మరియు జనాభా గణనతో ముడిపెట్టి బిల్లును ఆలస్యం చేయడాన్ని మాత్రమే తాము తప్పుబడు తున్నామని ఎస్.కె.బాషా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక పార్టీ అంటూ అధికార కూటమి చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. మహిళా బిల్లును తక్షణమే,ఎటువంటి కొర్రీలు లేకుండా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందన్నారు. మైనార్టీ విభాగం తరపున కాంగ్రెస్ పార్టీ వైఖరిని,విదానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పెట్రోల్,డీజల్ కొరతను పరిష్కారం చేసి, వాహన వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అయితే రాష్ట్రం మరియు జిల్లా పెట్రోల్,డీజిల్ కు ఎలాంటి ఇబ్బంది లేదని జిల్లాస్థాయి అధికారులు చెబుతున్నా, చాలాచోట్ల పెట్రోల్ బంకులు యూసివేయడంపైన వాహనదారుల్లో ఆందోళన నెలకొందని,కావున స్పష్టత ఇవ్వాలని కోరారు.

# అనంతపురం జిల్లా ప్రజలకు మరో కీలక రైల్వే సౌకర్యం

అనంతపురం, ఏప్రిల్ 29 : అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి ఫలితంగా రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కడప (ఎశ) -- విశాఖపట్నం (ఋాఖు) మధ్య నడుస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 18521/18522) సేవలను గుంతకల్లు (+ఖూ) వరకు విస్తరించడం జరిగింది. ఈ నిర్ణయం ద్వారా ఇకపై తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు -- విశాఖపట్నం మధ్య సాధారణ షెడ్యూల్ ప్రకారం నడవనుంది. గుంతకల్లు రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు ఈ రైలు బయలుదేరనుంది. ఈ రైలు సేవల విస్తరణ కోసం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రైల్వే మంత్రిత్వ శాఖ మరియు సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి అనంతపురం జిల్లా ప్రజల అవసరాలను వివరించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# దండాల అంజిరెడ్డి పెద్దకర్మకు హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

## - పాల్గొన మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమద్





మదనపల్లె (ప్రజా సీమ) : వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,ఏపిఐడిసి మాజీ డైరెక్టర్ దండాల రవి చంద్రారెడ్డి తండ్రి దండాల అంజిరెడ్డి ఇటీవల మృతి చెందిన సంగతి విధితమే.ఆయన పెద్దకర్మ కార్యక్రమం వారి స్వగ్రామం నగిరేపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ సమన్వయ కార్యకర్త నిస్సార్ అహ్మద్, వైకాపా మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వివిఎస్ రెడ్డి,బయ్యా రెడ్డి,కొత్తపల్లి నాగార్జున నాయుడు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వడిగల శ్రీకాంత్,నజీర్ తదితరులు హాజరయ్యారు.అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని అంజిరెడ్డికి నివాళులు అర్పించారు.వారి సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంజిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హాజరు కావడంతో పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు తరలివచ్చాయి.

# పంచాయతీలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

## - మాజీ సర్పంచ్ నటరాజ్ నాయక్ వెల్లడి
## - షేకే నాయక్ తాండాలో నూతన బోరు ప్రారంభం





పెద్దమండ్యం (ప్రజా సీమ) : పంచాయతీలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పెద్దమండ్యం మండలం,అవికే నాయక్ తాండా మాజీ సర్పంచ్,తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నటరాజ్ నాయక్ పేర్కొన్నారు.షేకే నాయక్ తండాలో ఇటీవల తాగునీటి బోరు వేయడంతో నీరు పుష్కలంగా పడింది.ఈ నేపథ్యంలో బుధవారం బోరుకు మోటారు,స్టార్టర్,పైపులు అమర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని వదిలారు.ఈ సందర్భంగా నటరాజ నాయక్ మాట్లాడుతూ ఇప్పటికే పంచాయతీని అన్నివిధాలా అభివృద్ధి చేశామని,ప్రస్తుతం వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటితో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు.సర్పంచిగా పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశామని,కూటమి ప్రభుత్వం సహకారంతో పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని కొనియాడారు.అదేవిధంగా టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంటుగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి నారా లోకేష్ బాబుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అన్నగారి స్ఫూర్తితోనే ప్రజా సేవ

## - రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసిన శనివరపు మోహన్ రెడ్డి






సిద్ధవటం (ప్రజా సీమ) : తెలుగుదేశం వ్యవస్థాపకులు దివంగత నేత శ్రీ నందమూరి తారక రామారావు గారి స్ఫూర్తితో నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలోపార్టీకి ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తానని శనివారపు మోహన్ రెడ్డి తెలియజేశారు. బుధవారం మంగళగిరి టిడిపి ప్రధాన కార్యాలయంలో టిడిపి రథసారథి నారా చంద్రబాబునాయుడు, సమక్షంలో టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సమక్షంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు. అనంతరం శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ పదవిని ఇచ్చి గౌరవించిన పార్టీ పెద్దలకి, సహకరించిన నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు కష్టపడే కార్యకర్తలను గుర్తించి వారికి తగు న్యాయం జరిపి పార్టీని రాబోయే కాలంలో ఏ ఎలక్షన్ జరిగినా అఖండ మెజార్టీతో గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేసారు.

# జర్నలిస్టుల రక్షణకు మరిన్ని చట్టాలు అవసరం

## - సిపిఐ నేతలు చంద్రశేఖర్, రాములు




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: జర్నలిస్టుల రక్షణకు మరిన్ని చట్టాలు అవసరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్, పులివెందుల ప్రాంతీయ కార్యదర్శి వెంకట రాములు డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఏబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని దారుణంగా హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, విలేకరి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ వార్తల రూపంలో సమాచారాన్ని అందిస్తున్న విలేకరులపై ఇలాంటివి దుర్మార్గపు దాడులు దారుణమన్నారు. విలేకరి జగన్మోహన్ రెడ్డిని కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హతమార్చడం దుర్మార్గపు ఆటవిక చర్య అని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆర్థిక సాయం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకాల్వ బ్రహ్మం, అంజనప్ప, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రెండు దఫాలుగా విద్యుత్ సరఫరా చేయాలి

## - వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి
## - రైతులతో కలిసి వినతిపత్రం



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: వ్యవసాయ మోటార్ లకు త్రీఫేస్ రెండు దఫాలుగా విద్యుత్ సరఫరా చేయాలని వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన పాములూరు, అమ్మగారిపల్లి గ్రామాల రైతులతో కలిసి విద్యుత్ ఏఇ బాల దస్తగిరికీ వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఏకధాటిగా 9 గంటల పాటు వ్యవసాయ మోటార్ లకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని, అలాగే మోటార్లు, స్టార్టర్లు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని తమకు రెండు దఫాలుగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. దీంతో స్పందించిన ఆయన రైతులకు అణుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అంతేకాకుండా ఏఇ తో పాటు విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్, వెంకట రత్నం, లైన్మెన్ అబ్దుల్ సలీం లకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు చంద్ర ఓబుల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రామాంజీ, రాజగోపాల్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో యోగాపై అవగాహన కార్యక్రమం





మదనపల్లె (ప్రజా సీమ) : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మదనపల్లెలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగ ఫర్ సక్సెస్ పేరుతో బుధవారం యోగపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత,శారీరక దృఢత్వం,ఏకాగ్రత పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా యోగ నిపుణులు శివప్రకాశ్ (నేచురోపతి వైద్యుడు),చక్రధర్ (పి.జి.డిప్లొమా ఇన్ యోగా,మైసూరు దత్తపీఠం యోగా ఇంటర్నేషనల్),అంజిరెడ్డి,ఎ.స్రామకుమార్,జి.చంద్రశేఖర్ (యోగ కోఆర్డినేటర్) విద్యార్థులకు వివిధ యోగాసనాలను ప్రదర్శించి అభ్యాసం చేయించారు.అలాగే యోగ యొక్క ప్రాముఖ్యత,దైనందిన జీవితంలో యోగ వల్ల కలిగే ప్రయోజనాలు,విద్యార్థుల విజయ సాధనలో యోగ పాత్ర గురించి వివరించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ యోగ శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక వికాసానికి,వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాయుడు విద్యార్థులు యోగను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.డీన్ అకడమిక్స్ వి.వి.ఎన్ భాస్కర్,హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి టి.అమరనాథ రెడ్డి కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## –జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీ పట్నం ఏప్రిల్ 29: జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు వేగవంతం చేయాలని, బుధవారం రాత్రి కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే మే నెల 1వ తేదీన పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలంలో పర్యటిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం మండలంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖ అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. తొలుత కలెక్టర్ మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో హెలిప్యాడ్, బారికేడ్లను పరిశీలించి ముఖ్యమంత్రి రాక కోసం వేచి ఉండే అతిధులకు, అధికారులకు నీడనిచ్చే షామియానా వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. తదుపరి పమిడిముక్కల గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ప్రజావేదిక నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ జాతీయ తెలుగుదినపత్రిక



# ఆరోగ్యం



## ఈ గింజలు తింటే జుట్టు రాలడం తగ్గిపోతుంది, ఎంత గుంజినా ఒక్క వెంట్రుక కూడా ఊడదు!

కాలుష్యం, మారుతున్న జీవన విధానం కారణంగా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా ఎదుర్కొంటున్న సమస్య జుట్టు రాలడం. ఈ సమస్య కారణంగా చాలా మంది తీవ్రంగా బాధపడుతుంటారు. వాటిని నివారించుకోవడానికి రకరకాల ప్రొడక్ట్స్ వినియోగిస్తుంటారు. అయినా వారు ఫలితాలు పొందలేకపోతారు. అలాంటి వారు అవిసె గింజలను వినియోగించడం వలన అనేక మంచి ఫలితాలను పొందవచ్చు. వీటి వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**అవిసె గింజల వలన ఉపయోగాలు**

అవిసె గింజలు చిన్నవిగా ఉండి, ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, లిగ్నన్స్, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ వంటి మూలకాలు పుష్కలంగా ఉన్నాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తపోటును తగ్గించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, గుండె జబ్బుల రిస్క్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

జీర్ణక్రియ కోసం అవిసె గింజల్లోని అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. అలాగే, అవిసె గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి, దీనివల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకీ ఇవి లాభదాయకంగా ఉంటాయి.

క్యాన్సర్ కోసం లిగ్నన్స్ అవిసె గింజల్లో ఉన్న మరో ముఖ్యమైన పోషకం, ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అరికట్టే లక్షణాలను కలిగి ఉంటుంది. అవిసె గింజలు రొమ్ము, ప్రోస్టేట్ మరియు పెద్దప్రేగు క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అదేవిధంగా, ఫైబర్ కడుపుని నింపుతూ, అధిక ఆహారాన్ని తీసుకోవడం నివారించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ కోసం లిగ్నన్స్ అవిసె గింజల్లో ఉన్న మరో ముఖ్యమైన పోషకం, ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అరికట్టే లక్షణాలను కలిగి ఉంటుంది. అవిసె గింజలు రొమ్ము, ప్రోస్టేట్ మరియు పెద్దప్రేగు క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అదేవిధంగా, ఫైబర్ కడుపుని నింపుతూ, అధిక ఆహారాన్ని తీసుకోవడం నివారించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**జుట్టు ఆరోగ్యం కోసం**

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని తేమగా ఉంచి చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. అవిసె గింజల్ని రెగ్యులర్‌గా తీసుకోవడం మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది.రుతుక్రమ సమస్యలు,మెనోపాజ్ లక్షణాలను తగ్గించడంలో కూడా ఇవి ప్రయోజనకరమైనవి.అవిసెగింజల్లోని ఒమేగా-3ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలోని ఇంఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి,అలాగే జుట్టు ఆరోగ్యంగా, బలంగా మారడంలో కూడా ఇవి కృషి చేస్తాయి.

## కర్ణాటక స్పెషల్ తెల్ల పులిహోరా..



**ప్రతి ఇంట్లో ఎదో ఒకరోజు అన్నం మిగిలిపోతూ ఉంటుంది. ఇలా అన్నం మిగిలిపోయినప్పుడు పడేయడం కంటే ఆ అన్నంతో వేరే విధంగా వేరే ఏదైనా వంట చేసుకుంటే చాలా బాగుంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో మిగిలిపోయిన అన్నంతో పులిహోర లేదా ఎగ్ రైస్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఈసారి ఈ కర్ణాటక స్పెషల్ తెల్ల పులిహోర ట్రై చేసి చూడండి. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అలాగే క్షణాల్లోనే సిద్ధమైపోతుంది. ఈ తెల్ల పులిహోరను ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

రెండు కప్పుల అన్నం గుప్పెడు జీడిపప్పు ఒక ఉల్లిపాయ రెండు ఎండుమిర్చి మూడు పచ్చిమిర్చి రెండు స్పూన్ మెంతి ఆకుల తురుము ఒక స్పూన్ నిమ్మరసం అరకప్పు కొబ్బరి తురుము గుప్పెడు వేరు శెనగ పలుకులు రుచికి సరిపడా ఉప్పు అయిదు మిరియాలు ఒక స్పూన్ మినపప్పు ఒక స్పూన్ పచ్చి శనగ పప్పు ఒక స్పూన్ జీలకర్ర ఒక స్పూన్ ఆవాలు రెండు స్పూన్ల నూనె తెల్ల పులిహోర తయారీ విధానం ముందుగా వండుకున్న అన్నం లేదా, మిగిలిపోయిన అన్నాన్ని పొడి పొడిగా వచ్చే విధంగా చేసుకొని ఆరబెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో నూనె పోసుకోవాలి. అందులోనే గుప్పెడు జీడిపప్పు, వేరుశనగ పలుకులు వేసుకొని రంగు మారేంత వరకు వేయించుకోని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు అదే నూనెలో ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, పచ్చిమిర్చి, శెనగపప్పు వేసుకొని వేయించుకోవాలి. మాడిపోకుండా మీడియం మంట మీదనే వీటిని వేయించుకోవాల్సి ఉంటుంది. మంట ఎక్కువైతే కచ్చితంగా మాడిపోతుంది. ఆ తరువాత అందులోనే ఉల్లిపాయ ముక్కలు కూడా వేసుకోవాలి. అలాగే కొంచెం ఉప్పు కూడా వేసుకుంటే ఉల్లిపాయలు త్వరగా మగ్గిపోతాయి. అలాగే అందులోనే తరిగిన మెంతి కూరను వేసుకొని రెండు నిమిషాల పాటు బాగా మెత్తగా అయ్యే విధంగా వేయించుకోవాలి. ఇప్పుడు సన్నగా తరిగిన కొబ్బరిని కూడా అందులో వేసుకొని బాగా కలుపుకోవాలి. ఇప్పుడు ముందుగా విడదీసుకొని పక్కనపెట్టుకున్న అన్నాన్ని అందులో వేసుకోవాలి. ఒక నిమ్మకాయను కోసి అందులో రసం పిండుకోవాలి. ఇప్పుడు పులిహోర కలిపినట్లు వాటినంతా బాగా కలుపుకోవాలి.

తెలుగు వంటలు

## కాకరకాయ కొత్తిమీర కారం



**కాకరకాయ పేరు ఎత్తగానే చాలామంది ముఖం పక్కకు తిప్పేస్తారు. కాకరకాయ చేదుగా ఉంటదని దీని జోలికి పోరు. అయితే సరైన పద్ధతిలో చేస్తే కాకరకాయని మించిన టేస్ట్ మరి దేనికి రాదు. కాకరకాయ కొత్తిమీరతో చేసే కారం వేడి వేడి అన్నంలో తింటి ఇంక అద్భుతంగా ఉంటుంది. కాకరకాయ కొత్తిమీర కారం చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. కాకరకాయ కొత్తిమీర కారం చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.**

కాకరకాయ కొత్తిమీర కారం తయారీకి కావాల్సిన పదార్థాలు - 500 గ్రాముల కాకరకాయలు -1/4 కప్పు ఆయిల్ -2 టేబుల్ స్పూన్ల పల్లీలు -అర టీ స్పూన్ ఆవాలు -అర టీస్పూన్ జీలకర్ర -ఉసిరికాయ సైజ్ చింతపండు -కొంచెం బెల్లం -ఇంచు అల్లం -5 పచ్చిమిరపకాయలు -100 గ్రాముల కొత్తిమీర -ఉప్పు -పసుపు -1 ఉల్లిపాయ.

కాకరకాయ కొత్తిమీర కారం తయారీ విధానం -అరకేజీ కాకరకాయలను చెక్కు తీసి లోపల గింజలను కూడా తీసేసి మీకు నచ్చిన షేపులో చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి.

-కట్ చేసిన ముక్కల్లో ఉప్పు,పసుపు వేసి అరగంట సేపు ఊరనివ్వాలి. -తర్వాత ముక్కలను చేతుల్లోకి తీసుకొని పిండి వాటిని ఓ బౌల్ లో వేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి కొంచెం ఆయిల్ పోసి అందులో పల్లీలు వేసి వేయించి పక్కన పెట్టుకోండి. అదే నూనెలో ఆవాలు,జీలకర్ర వేసి చిట్లనివ్వాలి. -అందులో పసరు పిండిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ చీలికలు వేసి నిదానంగా వేగనివ్వాలి. -ఇప్పుడు మిక్సీ గిన్నెలో కాడలతో సహా కొత్తిమీర,చింతపండు, పచ్చిమిరపకాయలు, అల్లం వేసి గ్రైండ్ చేయాలి. తర్వాత అందులో వేయించిన పల్లీలు, కొంచెం నీళ్లు వేసి ఇంకోసారి గ్రైండ్ చేసుకోవాలి. బరకగా చేసుకోండి. -తర్వాత వేగిన కాకరకాయ ముక్కల్లో మిక్సీలో చేసుకున్న మిశ్రమాన్ని,కొంచెం బెల్లం వేసి బాగా కలపండి. మూతపెట్టి నాలుగు నిమిషాలు వేగనివ్వాలి. అంతే కాకరకాయ కొత్తిమీర కారం రెడీ.

## ఒక కప్పు ఈ గంజి తాగితే.. ఒక్క నెలలోనే ఊహించని ఫలితాలు పొందుతారు!

**మీరు లావుగా ఉన్నారా? బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా? బరువు తగ్గాలంటే ముందుగా ఆహారంపై దృష్టి పెట్టాలి. ఎందుకంటే మనం ఎలాంటి ఆహారం తింటామో అదే మన బరువును నిర్ణయిస్తుంది. ఒకవేళ మీరు మంచి ఆహారాన్ని, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని సరైన సమయంలో తింటే మీ బరువులో కచ్చితంగా మార్పు కనిపిస్తుంది. ఒకవేళ మీరు త్వరగా బరువు తగ్గాలని అనుకుంటే మిల్లెట్స్ ఫుడ్స్ ఎంతగానో మీకు సహాయపడుతుంది. అందులో ఒకటే గుర్రపు ముల్లంగితో చేసే గంజి. ఇది తాగితే బరువు తగ్గడంతో పాటు వ్యాధులన్నీ దూరమైపోతాయి. దీనిని ఎలా చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

గుర్రపు ముల్లంగి గంజి తయారీకి కావాల్సిన పదార్థాలు గుర్రపుముల్లంగి బియ్యం - ముప్పావు కప్పు, పచ్చి శెనగ పప్పు - 1 కప్పు, వెల్లుల్లి - 5, లవంగాలు, మెంతులు - 1/2, ఉప్పు - రుచికి సరిపడా నీరు - అవసరమైనంత, కొబ్బరి తురుము - 1 పిడికెడు గుర్రపు ముల్లంగి గంజి తయారీ విధానం, ముందుగా పచ్చి శనగలను రాత్రి పడుకునే ముందు నీళ్లలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం గుర్రపుముల్లంగి బియ్యాన్ని తీసుకుని 4 సార్లు శుభ్రంగా కడుక్కొని ఓ కుక్కర్‌లో తీసుకోవాలి. కడిగిన గుర్రపుముల్లంగి బియ్యంలో నానబెట్టిన పచ్చి పప్పు వేయాలి. తర్వాత వెల్లుల్లి రెబ్బలు,



మెంతి గింజలు వేయాలి. తర్వాత అందులో బియ్యం, పప్పు మునిగినంత మేరకు 5 కప్పుల నీళ్లు పోయాలి. తర్వాత రుచికి సరిపడా ఉప్పు వేసి స్టవ్ మీద కుక్కర్ పెట్టాలి. తర్వాత కుక్కర్‌ను మూతపెట్టి 7-విజిల్స్ వచ్చే వరకు అలానే ఉంచాలి. తద్వారా బియ్యం మరియు పప్పు పూర్తిగా కలపాలి. 7 విజిల్స్ పూర్తగానే కుక్కర్ మూత తీసి.. గంజిని బాగా కలపాలి గంజి చాలా చిక్కగా ఉంటే, అవసరమైనంత నీరు పోసి మళ్ళీ కలపాలి. చివరగా తురిమిన కొబ్బరిని చిలకరిస్తే రుచికరమైన గుర్రపుముల్లంగి గంజి రెడీ.

## సాంబార్ ఉప్మా



హాస్టల్‌లలో తినో, లేదా ఇంట్లో అమ్మ ఎక్కువగా ఉప్మా చేయడం వల్లనో తెలియదు కానీ ఉప్మా అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దానిని తినాలంటేనే కొందరు తమ మొహం తిప్పేసుకుంటారు. అంతలా బోర్ కొట్టేస్తుంటుంది కొందరికి. అలా ఉప్మా అంటే చిరాకు పడే వారికి ఈసారి కొత్తగా ఇలా సాంబార్ ఉప్మా చేసి పెట్టండి. దీనిని ఉదయం టిఫిన్ మాదిరిగా అయినా లేదా మధ్యాహ్నం లంచ్ మాదిరిగా అయినా చేసుకొని తినేయొచ్చు. అయితే ఈ సాంబార్ ఉప్మా ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. సాంబార్ ఉప్మా తయారు చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు ఉప్మా రవ్వ సాంబార్ ఉల్లిపాయలు కారం కొత్తిమీర నెయ్యి ఉప్పు నీళ్లు సాంబార్ ఉపమా తయారు చేసుకునే విధానం ఈ సాంబార్ ఉప్మాను తయారు చేసుకోవడం చాలా సులభం. ముందుగా ఒక పాత్ర తీసుకొని స్టవ్‌పైన పెట్టుకోవాలి. ఇప్పుడు అందులో కొంచెం నెయ్యి వేసుకొని వేడి చేయాలి. దీనిలో రవ్వ వేసుకొని లేత బంగారు వర్ణంలో వచ్చేంత వరకు బాగా వేయించుకోవాలి. ఇప్పుడు లేత బంగారు వర్ణంలో వేయించుకున్న ఉప్మాలో సాంబార్ వేసుకొని కలుపుకోవాలి. అందులోనే చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకున్న ఉల్లిపాయ ముక్కలను వేసుకోవాలి. అలాగే కొంచెం కారం వేసుకొని బాగా కలుపుకోవాలి. అలాగే కావాల్సినంత నీరు పోసుకొని, ఉప్పు పోసుకొని మూత పెట్టుకొని బాగా ఉడకపెట్టుకోవాలి. ఉడికిన తరువాత కొంచెం కొత్తిమీర వేసుకొని కాసేపు ఉడికించి కిందకు దించుకుంటే సాంబార్ ఉప్మా సిద్ధమైనట్లే.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# సినిమా న్యూస్



## కరుప్ప కూడవా.. లిరికల్ వీడియో..పూనకాలేనా?




విభిన్నమైన చిత్రాలకు, పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో సూర్య. గత కొంత కాలంగా ఎన్ని ప్రయోగాలు చేసినా సూర్యకు కలిసి రావడం లేదు. ఎంత కొత్త కథ అని ప్రయత్నించినా చేదు అనుభవమే ఎదురవుతోంది. -జై భీమ్- తరువాత మరో సక్సెస్‌ని తన ఖాతాలో వేసుకోలేకపోతున్న సూర్య ఈ సారి పక్కా రూటెడ్ స్టోరీతో చేస్తున్న మూవీ -కరుప్పు-. ఆర్.జె. బాలాజీ దర్శకుడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై టాలెంటెడ్ బ్రదర్స్‌గా పేరు తెచ్చుకున్న ఎస్. ఆర్ ప్రభు, ఎస్.ఆర్. ప్రకాష్ బాబు ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో నిర్మించారు. మే 14న తమిళంతో పాటు తెలుగులో అత్యంత భారీ స్థాయిలో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దీంతో సినిమా రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్న సందర్భంగా టీమ్ ప్రమోషన్స్‌ని స్పీడప్ చేసింది. ఈ సందర్భంగా ఫస్ట్ లిరికల్ వీడియోతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది. తమిళ వెర్షన్‌కు సంబంధించిన -కరుప్పా కూడవా..- అంటూ సాగే లిరికల్ వీడియోని విడుదల చేసింది. సాయి అభ్యంకర్ ఈ పాటకు సంగీతాన్ని అందించడమే కాకుండా సంప్రదాయ పల్లె వాయిద్యాలతో ఈ పాటకు వీఎన్ మహాలింగంతో కలిసి స్వరాన్ని కూడా అందించాడు. స్పెషల్ వీడియో సాంగ్‌లతో యూత్‌ని ఉర్రూతలూగించిన సాయి అభ్యంకర్ ఈ పాటకు మాత్రం లోకల్ వాయిద్యాలని ప్రధానంగా తీసుకుని మ్యూజిక్ చేసిన తీరు ఆకట్టుకుంటోంది. ఓ ఎమోషనల్ సాంగ్ గా సాగే ఈ సాంగ్ ప్రముఖ ప్లాట్ ఫామ్‌లలో ట్రెండ్ అవుతూ విశేషంగా ఆకట్టుకుంటోంది. -అందము పిందము...అలర వక్కిరన్..ఆగండ కన్నోడ... అంటూ రోమాంచితంగా సాగే ఈ పాట థియేటర్లలో మాత్రం సూర్య అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన -గాడ్ మోడ్-, నాగ నాలు పేరు.. వంటి సాంగ్స్ నెట్టింట, ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. తాజాగా విడుదల చేసిన థర్డ్ లిరికల్ వీడియో మాత్రం థియేటర్లలో అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. విజువల్స్ పరంగానూ, లిరికల్ పరంగానూ ఆడియన్స్‌కు అదే ఫీల్‌ని కలిగించేలా ఉంది.

## సమంత అటో.. ఇటో...!



ఖుషి' తర్వాత చాలా గ్యాప్ తీసుకుని సమంత 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. మధ్యలో వెబ్ సిరీస్‌తో, ఒకటి రెండు సినిమాలో గెస్ట్ రోల్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆమె అభిమానులు సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూశారు. ఎట్టకేలకు మా ఇంటి బంగారం సినిమా విడుదలకు రెడీ అయ్యింది. ఇప్పటికే విడులైన పాటలకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ దక్కింది. సినిమాను సాధ్యం అయినంత వరకు ఎక్కువగా ప్రమోట్ చేసేందుకు సమంత ప్రయత్నాలు చేస్తుంది. సమంత చాలా గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా కావడంతో బజ్ విపరీతంగా ఉంటుందని అనుకున్నారు. కానీ ఫ్యాన్స్‌లో ఉన్న ఆసక్తి, రెగ్యులర్ ప్రేక్షకుల్లో కనిపించడం లేదు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న కారణంగా మా ఇంటి బంగారం సినిమాను ప్రేక్షకులు ఏ మేరకు ఆదరిస్తారు అనేది చూడాలి. మా ఇంటి బంగారం సినిమా ప్రమోషన్‌లో భాగంగా అభిమానులతో సమంత చిట్ చాట్ చేసింది. ఆ సమయంలో చాలా విషయాలపై స్పందించింది. అయితే ఆమె తదుపరి తెలుగు సినిమా ఏంటి అనే విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా సినిమాలు చేయబోతుందా అనే విషయంలోనూ స్పష్టత ఇవ్వలేదు. దాంతో సమంత తదుపరి కెరీర్ ఏంటి అనే విషయమై అభిమానుల్లో గందరగోళం నెలకొంది. ఈ మధ్య కాలంలో సమంత కొత్తగా వైవాహిక జీవితం ను మొదలు పెట్టింది. తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురైనట్లుగా చెప్పిన సమంత అనారోగ్య సమస్యలను సైతం ఎదుర్కొంది. ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా మారింది. అంతే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఆమె కొత్త జీవితం మొదలు పెట్టడంతో కెరీర్ పరంగా స్పీడ్ అందుకునే అవకాశాలు ఉన్నాయని ఆమె ఫ్యాన్స్ భావిస్తున్నారు. సమంత గతంలో మాదిరిగా రెగ్యులర్ కమర్షియల్ పాత్రలు చేసేందుకు ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయి. అయితే ఆమెతో కలిసి నటించే హీరో ఎవరు అనేది ప్రశ్నార్థకంగా ఉంది. సీనియర్ హీరోయిన్స్ ను స్టార్ హీరోలు పక్కన పెడుతున్నారు. కొత్త వారితో ఎక్కువ సినిమాలు చేస్తున్నారు. కనుక సమంత హీరోలకు జోడీగా నటించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే బాలీవుడ్‌లో మాత్రం ప్రయత్నాలు చేస్తే స్టార్ హీరోలకు జోడీగా సమంత నటించే అవకాశాలు దక్కించుకోవచ్చు. కానీ సమంత బాలీవుడ్‌కి వెళ్తుందా లేదంటే టాలీవుడ్‌లోనే ప్రయత్నాలు కొనసాగిస్తుందా అనేది చూడాలి. టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా, కమర్షియల్ పాత్రల్లో నటించే అవకాశం రాకుంటే లేడీ ఓరియంటెడ్ సినిమాలు ఎక్కువగా చేసే అవకాశాలు ఉన్నాయి. అందుకే సమంత మా ఇంటి బంగారం సినిమా తర్వాత ఏం చేయబోతుందా అనే ఆసక్తి ఫ్యాన్స్‌లో మొదలైంది. సౌత్‌లో పెళ్లి అయిన హీరోయిన్స్‌కి గతంలో ఆఫర్లు ఉండేవి కావు. కానీ ఇప్పుడు పెళ్లి తర్వాత కూడా చాలా మంది హీరోయిన్స్ స్టార్ హీరోలకు జోడీగా నటిస్తున్నారు. నయనతార పెళ్లి చేసుకుని, ఇద్దరు పిల్లలకు తల్లి అయిన తర్వాత కూడా స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. కాజల్ సైతం హీరోయిన్‌గా కెరీర్‌ను పెళ్లి తర్వాత కూడా కొనసాగించడం మనం చూస్తున్నాం. అందుకే సమంత టాలీవుడ్, కోలీవుడ్‌లో కమర్షియల్ హీరోయిన్‌గా కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. స్టార్ హీరోలకు జోడీగా సమంతను మరోసారి చూడాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఆమె బాలీవుడ్‌కి వెళ్తుందా..? సౌత్ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తుందా అనేది ఆసక్తిగా మారింది.

## 20 ఏళ్లకే 'పోకిరి' ని మర్చి పోయారేంటి?




తెలుగు సినిమా చరిత్ర పుటలను తిరిగేస్తే కొన్ని సినిమాలు ప్రముఖంగా కనిపిస్తాయి. అందులో 'పోకిరి' ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. మహేష్ బాబును సూపర్ స్టార్‌గా మార్చిన 'పోకిరి' సినిమాతో దర్శకుడు పూరి జగన్నాథ్ డాషింగ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న విషయం తెల్సిందే. అప్పటి వరకు ఉన్న తెలుగు సినిమా రికార్డులన్నింటిని కూడా తూడ్చి పెట్టిన పోరికి సినిమా ఎంతో మందికి ఆల్ టైమ్ ఫేవరేట్ అనడం అతిశయోక్తి కాదు. మహేష్ బాబు ఇమేజ్‌ను అమాంతం పెంచేసిన పోకిరి సినిమా విడుదలై సరిగ్గా 20 ఏళ్లు పూర్తి అయింది. 2006 ఏప్రిల్ 28న ఒక మోస్తరు అంచనాలతో విడుదలైన పోకిరి సినిమా రోజులు గడుస్తున్నా కొద్ది హిట్.. సూపర్ హిట్.. బ్లాక్ బస్టర్.. ఇండస్ట్రీ హిట్‌గా మారుతూ వచ్చింది. ఇంటర్వెల్ సీన్, క్లైమాక్స్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా ఉండటంతో ప్రతి ఒక్కరూ సర్‌ప్రైజ్ అయ్యారు.

పోకిరి వంటి సినిమాకు సంబంధించిన ఏ చిన్న విషయం అయినా మేకర్స్ పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేయాల్సిన అవసరం ఉంటుంది. కానీ 20 ఏళ్ల అరుదైన మైలు రాయిని చేరుకున్నప్పటికీ పోరికి సినిమా గురించి చిన్న సెలబ్రేషన్ కూడా లేదు. ఆ మధ్య ఒక చిన్న హీరో సినిమా వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా హడావిడి చూశాం, అంతే కాకుండా ఆ సినిమాను రీ రిలీజ్ చేసి హంగామా చేశారు. కానీ పోకిరి సినిమా 20 ఏళ్ల సందర్భంగా ఫ్యాన్స్ హంగామా తప్ప మేకర్స్ నుంచి ఎలాంటి హడావిడి లేదు. దాంతో చాలా మంది తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం మేకర్స్ ముఖ్యంగా దర్శకుడు పూరి జగన్నాథ్ అయినా పోకిరి 20 ఏళ్ల సందర్భంగా ట్వీట్ లేదా ఒక యూట్యూబ్ వీడియో లేదంటే ఒక ఆడియో బైట్ అయినా ఇచ్చి ఉంటే బాగుండేది కదా అని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' సినిమాతో బిజీగా ఉన్నాడు. అందుకే పోకిరి సినిమా గురించి ఆయన కనీసం ట్వీట్ వేయలేక పోయాడు. ప్రస్తుతం ఆయన దృష్టి మొత్తం రాజమౌళి సినిమా పై ఉంటుంది అనడంలో సందేహం లేదు. పైగా మహేష్ బాబు ట్వీట్ వేయాలి అన్నా కూడా కచ్చితంగా రాజమౌళి పర్మీషన్ కావాల్సి ఉంటుంది. అందుకే మహేష్ బాబు పోకిరి 20 ఏళ్లకు సంబంధించిన పోస్ట్ పెట్టి ఉండదు అని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎక్కువగా సోషల్ మీడియాలో ఉండే పూరి జగన్నాథ్ ఎందుకు పోకిరి సినిమా గురించి పోస్ట్ చేయలేదు అంటూ ప్రశ్నిస్తున్నారు. మహేష్ బాబుతో కొన్ని కారణాల వల్ల పూరికి గ్యాప్ వచ్చింది.

## జాన్వీ అందాల విందుకు శ్రుతి బోనస్ ట్రీట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న -పెద్ది- సినిమా ఇప్పుడు టాలీవుడ్ హాట్ టాపిక్. ఈ చిత్రం 25 జూన్ 2026న విడుదల కానున్నట్లు ప్రకటించడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే పెద్ద తెరపై కేవలం చరణ్ యాక్షన్ ట్రీట్ మాత్రమే కాదు... గ్లామర్ పరంగా కూడా భారీ పోటీ ఫ్యాన్స్ కి బిగ్ ట్రీట్ గా మారనుంది. ఇందులో చరణ్ ప్రధాన హీరోయిన్‌గా నటిస్తున్న జాన్వీ కపూర్ ఇప్పటికే తన గ్లామర్‌తో కుర్రకారును ఊపేస్తుంటే.. ఇప్పుడు తనకు పోటీగా స్పెషల్ సాంగ్‌లో శ్రుతిహాసన్ ఎంట్రీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ గ్లామర్ ఎలివేషన్ పీక్స్‌లో ఉంటుందని ఇప్పటికే విడుదలైన పాటలు పోస్టర్లు చెబుతున్నాయి. ఒకవైపు గ్రామీణ వాతావరణం.. మరోవైపు జాన్వీ అందచందాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అయితే కేవలం జాన్వీతోనే సరిపెట్టకుండా మెగా ఫ్యాన్స్‌కు -బోనస్ ట్రీట్- ఇవ్వాలని దర్శకుడు ప్లాన్ చేశారు. దీని కోసం ఏకంగా 3.3 కోట్ల భారీ రెమ్యూనరేషన్‌తో శ్రుతిహాసన్‌ను రంగంలోకి దించారు. హైదరాబాద్ శివార్లలో శ్రుతిపై ప్రస్తుతం ప్రత్యేక గీతాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ ప్రత్యేక గీతం షూటింగ్ మరో రెండు రోజుల్లో పూర్తి కానుంది. ఈ స్పెషల్ సాంగ్ కోసం ఏఆర్ రెహమాన్ మాంచి మాస్ మసాలా బాణీని అందించినట్లు లీకులు అందుతున్నాయి. గతంలో రవితేజ నటించిన -బలుపు- సినిమాలో శ్రుతిహాసన్ తనదైన గ్లామర్ - ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో హృదయాల్ని గెలుచుకుంది. ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో రామ్ చరణ్‌తో కలిసి స్టెప్పులు వేయబోతోంది. జాన్వీ లాంటి గ్లామర్ డాల్ సినిమాలో ఉన్నప్పుడు శ్రుతిహాసన్ తన స్పెషల్ సాంగ్‌లో అంతకుమించి అందాల విందు వడ్డించాల్సి ఉంటుంది.





Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma